---

కలువకు చంద్రుడు ఏంతో దూరం........ కమలానికి సూర్యుడు మరీ దూరం........

కలువకు చంద్రుడు ఏంతో దూరం... కమలానికి సూర్యుడు మరీ దూరం....

దూరమైన కొలదీ పెరుగును అనురాగం...

దూరమైన కొలదీ పెరుగును అనురాగం... విరహంలోనే ఉన్నది అనుబంధం...

కలువకు చంద్రుడు ఏంతో దూరం... కమలానికి సూర్యుడు మరీ దూరం....

నవ్వు నవ్వుకు తేడా ఉంటుంది... నవ్వే అదృష్టం ఎందరికుంటుంది...

ఏ కన్నీరైన వెచ్చగ ఉంటుంది... అది కలిమి లేములను మరిపిస్తుంది...

కలువకు చంద్రుడు ఏంతో దూరం... కమలానికి సూర్యుడు మరీ దూరం....

వలపుకన్నా తలపే తియ్యన... కలయిక కన్నా కలలే తియ్యన...

చూపుల కన్నా ఎదురుచూపులే తియ్యన... నేటి కన్నా రేపే తియ్యన...

కలువకు చంద్రుడు ఏంతో దూరం... కమలానికి సూర్యుడు మరీ దూరం....

మనసు మనిషిని మనిషిగ చేస్తుంది... వలపామనిషికి అందాన్నిస్తుంది...

ఈ రెండూ లేక జీవితమేముంది... ఆ దేముడికీ మనిషికీ తేడ ఏముంది...

www.telugulyrics.org



Contributed By: Shyam Ayyalasomayajulu